ఆంక్షల్లేకుండా రుణమాఫీ చేయాలి

- అన్నం పెట్టే అన్నదాతను ఆగం చేయద్దు
- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లిలో రాజీవ్ రహదారిపై ధర్నా.. స్తంభించిన ట్రాఫిక్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, ఆగస్టు 22: ఎలాంటి ఆంక్షలు లేకుండా క్రాప్‌లోన్ తీసుకున్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజీవ్ రహదారిపై బైఠాయించి, ధర్నా చేశారు. దీంతో రహదారికి ఇరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రైతులు ఆవేదన చెందుతుంటే, రైతులందరికీ రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకొని అన్నం పెట్టే అన్నదాతను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందుతూ, బ్యాంకులు, రైతు వేదికల చూట్టూ తిరుగుతూ పడరాని పాట్లు పడుతున్నారన్నారు. రైతు వ్యతిరేక రేవంత్‌రెడ్డి సర్కారు నశించాలని, అంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని నినదించారు. 60 శాతం మంది రైతులు రుణమాఫీ కోసం బ్యాంకులు, రైతువేదికల చుట్టూ తిరుతున్నారని తెలిపారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటనలపై పొంతన లేదని విమర్శించారు. నిజంగా రైతుపై ప్రేమ ఉంటే రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ, మండలాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మార్కు లక్ష్మణ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పస్తం హన్మంతు, పూదిరి చంద్రశేఖర్, రేవెళ్లి స్వామి, శ్రీధర్, కార్తిక్, జావిద్, వెన్నం రవీందర్, సతీశ్, రాజు, కొమటం శ్రీధర్, లవణ్‌కుమార్, భాస్కర్, జూబేర్, అజార్, భైరం నట్‌రాజ్, లక్ష్మణ్ గౌడ్, సలేంద్ర రాములు, అర్కుటి రామస్వామి, ఆకుల శ్రీనివాస్, వైద శ్రీనివాస్, ఎడ్ల కేశవ్‌రెడ్డి, లక్ష్మణ్, గండు రంగయ్య, వినీత్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని దగా చేసిన రేవంత్ సర్కార్

- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ధర్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులతో వాదిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ఆగస్టు 22: కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో తెలంగాణ రైతాంగానికి వంద శాతం రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని రేవంత్‌రెడ్డి సర్కార్ కేవలం 40శాతం మందికి మాత్రమే మాఫీ చేసి రైతాంగాన్ని దగా చేస్తున్నదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తమ పోలీసు సిబ్బందితో ధర్నాను భగ్నం చేయడాన్ని ప్రయత్నించగా, పోలీసులతో మాజీ ఎమ్మెల్యే చందర్ వాగ్వాదానికి దిగారు. శాంతియుతంగా చేపడుతున్న ధర్నాను అడ్డుకోవడం సరికాదన్నారు. దీంతో పోలీసులు వెనక్కి తగ్గగా మాజీ ఎమ్మెల్యే తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరి రుణమాఫీ చేస్తామని పేర్కొని రైతులకు 40శాతం వరకు రుణమాఫీ చేసిండంతో మిగతా రైతుల్లో కన్నీరు మిగిలిందన్నారు. గత కేసీఆర్ పాలనలో రైతుల ముఖంలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేసే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, ఆదె అంజలి, గాధం విజయ, కృష్ణవేణి, జేవీ రాజు, నారాయణదాస్ మారుతి, రాకం వేణు, మేడి సదయ్య, చల్లగురుగుల మొగిళి, పిల్లి రమేశ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, అల్లం రాజన్న, ధరణి రాజేశ్, చెలకలపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, అచ్చె వేణు, అడప శ్రీనివాస్, దేవరాజ్, నీరటి శ్రీనివాస్, తదితరులున్నారు.

దేవుళ్లపై ఒట్టేసి రేవంత్ మోసం

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్

ధర్నాలో మాట్లాడుతున్న పుట్ట మధూకర్

మంథని, ఆగస్టు 22: దేవుళ్లపై ఒట్టేసి ఆగస్టు 15 లోగా రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులు, ప్రజలు, దేవుళ్లను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. రుణమాఫీ చేయాలని మంథని ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంద శాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం పావలా వంతు కూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతు బంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.49వేల500 కోట్ల రుణాలుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారన్నారు. అయితే ఇప్పటివరకు రూ.17వేల 933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల 500 కోట్లు మాత్రమే వేసిందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి, సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7వేల 500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా పూటకో మాట చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుదోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్యపదజాలంలో దూషిస్తున్నారన్నారు. తాము రైతుల కోసం ధర్నా చేస్తుంటే సమయం లేదంటూ మంథని సీఐ ఆంక్షలు పెడుతున్నాడన్నారు. పోలీసుల బెదిరింపులు, కేసులకు భయపడేది లేదన్నారు. పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే ఆనాడు కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీలు అమలు చేయకుండా మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యేలపై చీటింగ్ కేసు పెట్టాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలన్నారు. రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 22: కేసుల విచారణలో సరైన ఆధారాలతో నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో పరిధి మంచిర్యాల్ జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో అధికారులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీ మాట్లాడారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్రరావు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సబ్ డివిజన్ సీఐలు, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఎస్ఐలున్నారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

ఓదెల, ఆగస్టు 22: కొలనూర్ రైల్వే గేట్ సమీపంలో రైలు ఢీకొని కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటకు చెందిన గడ్డం శంకర్ (36) గురువారం మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఓదెల మండలం ఉప్పరపల్లిలో అత్తారింటికి రాఖీ పండుగకు రాగా, తిరిగి స్వగ్రామం వెళ్లే క్రమంలో గురువారం కొలనూర్ రైల్వే గేట్ వద్ద గుర్తుతెలియని రైలు ఢీకొని మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

గంజాయి అమ్మితే కఠిన చర్యలు

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 22 : ప్రభుత్వం గంజాయి అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం సీఐ కార్యలయంలో విలేకరులతో మాట్లాడారు, పట్టణంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి చాక్‌లెట్స్ తీసుకువచ్చి అమ్మకాలు సాగిస్తున్నారని వీటిపైన విద్యార్థుల తల్లిదండ్రులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వెంకటరాంరెడ్డికి ఘన నివాళి

మంథని, ఆగస్టు 22: పట్టణంలో రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి జయంతిని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆవరణలో ఉన్న రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఎంఎస్ రెడ్డి, కనవేన శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, దువ్వాసి రవీందర్, వేల్పుల గటయ్య, తదితరులున్నారు.

ఫ్లెక్సీ బోర్డుల తొలగింపుతో ఉపాధికి నష్టం

గోదావరిఖని ఆగస్టు 22: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ నియోజకవర్గంలో కక్ష్య పూరిత రాజకీయాలతో ఫ్లెక్సీ బోర్డులను తొలగించడంతో దాదాపు 250మంది ఉపాధికి నష్టం కలిగించినట్లు నేషలిస్టు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్న కుమార్ ఆరోపించారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న దాదాపు 10ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపుల యజమానులు అప్పులు చేసి బ్యాంకు రుణంతో ఉపాధి పొందగా, స్థానిక ఎమ్మెల్యే అనాలోచిత చర్యలతో వారి వద్ద పనిచేసే సిబ్బందికి నేడు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి ఏడాది నగరపాలక సంస్థకు ఫ్లెక్సీబోర్డులతో రూ.40లక్షల వరకు ఆదాయం రాగా ఇప్పుడు ఫ్లెక్సీ బోర్డుల తొలగింపుతో కార్పొరేషన్ ఆదాయానికి గండిపడుతుందన్నారు. తొలగించిన ఫ్లెక్సీ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వారికి ఎన్సీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఇక్కడ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, గుళ్లపల్లి రాజ్‌కుమార్, కోట శ్రీనివాస్, మహిళా నాయకులు మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మి, అర్కుటి పద్మ, దేశబత్తుల రజిత, గుంటి విజయలక్ష్మి, బద్రి లక్ష్మి, దేవమ్మ, లక్ష్మి ఉన్నారు.

కాంట్రాక్టు కార్మికుడి ఆత్మహత్య

పాలకుర్తి, ఆగస్టు 22: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం కార్మికుడు పెరుమాండ్ల తిరుపతి(50) గురువారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ స్వామి తెలిపిన వివరాల ప్రకారం, తిరుపతి యాక్సిడెంట్ జరిగి ఆరునెలలుగా డ్యూటీకి వెళ్లడం లేదు. చాలా కాలంగా కుటుంబ కలహాలతో మానసికంగా బాధపడుతున్నాడు. మనస్తాపంతో రేకుల షెడ్డుకు తాడుతో ఉరి వేసుకున్నాడు. భార్య కవిత, ఇద్దరు కూతుళ్లున్నారు. తిరుపతి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి వివాహానికి ఎన్ఆర్ఐ ఆర్థిక సాయం

ధర్మారం, ఆగస్టు 22: ధర్మారం మండల కేంద్రానికి చెందిన దేవి లావణ్య కూతురు వివాహానికి స్థానికుడైన ఎన్ఆర్ఐ ద్యాగేటి ఉదయ్ యాదవ్ రూ.20వేల ఆర్థిక సహాయం అందించాడు. ఉదయ్ యాదవ్ తమ్ముడు దివంగత ద్యాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా ఆ డబ్బులను గురువారం లావణ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఇన్‌చార్జి పెరుమాండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

మంథని రూరల్, ఆగస్టు 22: మండలంలోని కన్నాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను గురువారం పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థిని తోకల శ్రీజ జన్మదినం సందర్భంగా పంపిణీ చేసినట్లు శ్రీజ తెలిపారు. ఇక్కడ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మల్లేశ్, చిదురాల మధూకర్‌రెడ్డి ఉన్నారు.

పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 22: రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్‌లోని పోలీసు వాహనాలను గురువారం రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ కమిషనరేట్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ప్రజాసేవలో నిరంతరం కొనసాగే వాహనాలు సాఫీగా ఉండేందుకు వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షించాలని సీపీ సూచించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్ర, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎంటీవో సంపత్ ఉన్నారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Sri Satlapelly Anirudh S/o Ramchandar R/o Swatantra Chowk, Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

ACC roofed house bearing H.No. 18-4-22 constructed in the open land in to an extent of 484.00 Square yards situated at Maruthinagar internal locality of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District bounded as under:

East : Drainage & Dead End Road
West : House of V. Kishan Reddy bearing H.No. 18-4-7
North : House of Takur Kishor Singh bearing H.No. 18-4-21
South : House of Vuchdi Vani bearing H.No. 18-4-1/1

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 3 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

అల్ఫోర్స్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుక

ఉట్టికొట్టే వేడుకలో చిన్నారులతో నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్ రూరల్, అగస్టు 22: సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ముందస్తుగా గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలతో సందడి చేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి శ్రీకృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉట్టికొట్టే వేడుకలో పాల్గొన్నారు. నృత్యాలు, నాటికలు ప్రదర్శించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

కళాకారులకు జానపద పురస్కారాలు

జానపద కళాకారులను సన్మానిస్తున్న కళాసంఘాల సమాఖ్య ప్రతినిధులు

కోల్‌సిటీ, ఆగస్టు 22 : జానపద కళారంగంలో రాణిస్తున్న పలువురు కళాకారులకు జానపద పురస్కారాలను ప్రదానం చేశారు. ప్రపంచ జానపద దినోత్సవం పురస్కరించుకొని గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో జానపద కళా రంగంలో తమదైన శైలిలో ప్రతిభ చాటుతున్న కళాకారులు బెజ్జాల రమేశ్, మడికొండ సంపత్, బొడ్డు స్వామి, రమేశ్, మంథని శంకర్‌ను జానపద పురస్కారం-2024తో సత్కరించారు. కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య మాట్లాడుతూ, అంతరించిపోతున్న ప్రాచీన జానపద కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కళాకారులపై, ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా జానపద కళోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, కళాకారులు నాగుల శ్రీనివాస్, రేణిగుంట్ల రాజమౌళి, అప్పల పోషం, వెంకటేశ్వరావు, వడ్డెపల్లి సందీప్, సలిగంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి: మొక్కనాటి నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, ఆగస్టు 22: ప్రతి ఒక్కరూ అమ్మకు గుర్తుగా మొక్కను నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద' కార్యక్రమంలో గురువారం పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ బాలికల బీసీ హాస్టల్ ఆవరణలో మున్సిపల్ సిబ్బంది, హాస్టల్ వార్డెన్, విద్యార్థినులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్ రేవెళ్లి స్వామి, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, అనిల్ కుమార్, లక్ష్మీనర్సయ్య, నర్సరీ ఇన్‌చార్జి సదానందం, వార్డు ఇన్‌చార్జి రాజు, మెప్మా ఆర్పీ మల్లేశ్వరి, వార్డెన్ లావణ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి, ఆగస్టు 22 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఇక్కడ ఎంపీడీవో శైలజా రాణి, ఎంపీవో ఉమేశ్, ఈసీ లక్ష్మణ్, అటవీ శాఖ బీట్ ఆఫీసర్ రంజిత, టీఏలు తదితరులున్నారు.

ముత్తారం, ఆగస్టు 22: నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా మచ్చుపేట, మైదంబండ, పోతారం, హరిపురం, కేశన్‌పల్లిలో గురువారం మొక్కలు నాటారు. ఇక్కడ ఎంపీడీవో సురేశ్, ఎంపీవో కిరణ్ కుమార్, ఏపీవో దయామని, తదితరులున్నారు.

కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

కాల్వశ్రీరాంపూర్: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సుల్తానాబాద్ రూరల్: సుల్తానాబాద్‌లో రాస్తారోకో చేస్తున్న నాయకులు

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 22: రైతు రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ కాల్వశ్రీరాంపూర్‌లో ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు గురువారం రాస్తారోకో చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినదించారు. రేవంత్ సర్కారు వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డి మాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శంకర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, మాజీ ఎంపీటీసీలు జెట్టి దేవేందర్, కొల్లూరి రమ రాయమల్లు, మాదాసి సువర్ణ రాంచంద్రం, బొల్లమల్ల కౌసల్య శంకర్, బీఆర్ఎస్ నాయకులు నిదానపురం దేవయ్య, కొట్టె రవీందర్,ఆకుల స్వామి వివేక్‌పటేల్, నూనేటి కుమార్, సువర్ణ బిట్టు, కుంభం రాజు, నరెడ్ల సదయ్య, సారంగపాణి, మేడుదుల రాజ్‌కుమార్, కర్ణాకర్‌రావు, కుంట శ్రీకాంత్, గొడుగు మల్లయ్య, రాంరెడ్డి, ధర్మల రవి, ఉమ్మల్ల రాయమల్లు, నాగరాజు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 22: కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతుందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15 వరకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారని, ఇప్పటికి కూడా ఎంతో మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. అంతకు ముందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జూపల్లి సందీప్ రావు, తిప్పరపు దయాకర్, దీకొండ భూమేశ్ కుమార్, మహిపాల్ రెడ్డి, బాపురావు, మహేశ్, గోపి, మల్లికార్జున్, రాజశేఖర్, కనకం శంకర్, శ్రావణ్ కుమార్, తిరుపతి, రఫీక్, కుమార్, శ్రీనివాస్‌రావు, నరేందర్, మత్యాలు, సాజీత్, శంకర్, మహేందర్‌లతో పాటు తదితరులు ఉన్నారు. కాగా, బీఆర్ఎస్ నాయకులు పొన్నమనేని బాలాజీరావు, పారుపెల్లి గుణపతి, సూరశ్యాంను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ వితరణ

రామగిరి, ఆగస్టు 22 : కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.15వేల విలువైన 400 నోట్‌బుక్స్, వివిధ రకాల ఆట వస్తువులు అందజేశారు. హైదరాబాద్ చిలుకలగూడ కట్ట మైసమ్మ ఆలయ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమల చారి తన తండ్రి, సోదరుల జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు చేయూతనందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం, సత్యవతి, శంకర్, రవి, సతీశ్‌తోపాటు కొలిపాక సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మంత్రి పరామర్శ

రామగిరి, ఆగస్టు 22 : గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న రామగిరి మండల మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొంరయ్య తండ్రి ఆరెల్లి వెంకటితో పాటు పలువురు బాధితులను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఆయన వెంట ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, కనీస వేతన సవరణ మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులున్నారు.

మహిళా జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య

కోల్‌సిటీ, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకపోగా, ఆ వార్తల కవరేజ్‌కు వెళ్లిన మహిళా జర్నలిస్టులపై కాంగ్రెస్ గూండాలను పురమాయించి విచక్షణా రహితంగా దాడులు చేయించడం హేయమైన చర్య అని, ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని రామగుండం నగర పాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ డిమాండ్ చేశారు. సీఎం సొంతూరులోనే మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, నిజాలను ప్రశ్నించే జర్నలిస్టులపై దాడుకు తెగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా కోర్టులో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఐటీ హబ్‌ను సందర్శించిన ట్రినిటీ విద్యార్థులు

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 22 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు గురువారం హైదరాబాద్‌లోని టీయూయూబీ (రాయదుర్గం) నాలెడ్జ్ సిటీని సందర్శించారు. ట్రినిటీ కళాశాల, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ లైన్ నాలెడ్జ్ టాస్క్ సహకారంతో తృతీయ సంవత్సరం సీఎస్సీ, ఈసీఈ, ఈఈఈ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ చేశారు. వివిధ రకాల స్టార్టప్ కంపెనీలు ఆర్గనైజేషన్ స్ట్రక్చర్ అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేషన్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ కౌసల్య, స్వాతి, మధు, శేఖర్, సంపత్ తదితరులున్నారు.

ఆర్వోఆర్ బిల్లుపై సలహాలివ్వాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష